## మీకు తెలుసా?


# మన ప్రధానమంత్రులు

**- వాసంతి మాఘుపు.**


భారతదేశములో ప్రధానమంత్రికి ఓ విశిష్టమైన స్థానముంది. ప్రపంచములోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రభుత్వములో ప్రధానమంత్రికి రాష్ట్రపతికి మించిన అధికారము ఉంది. అయితే ప్రధానమంత్రిగా ఎన్నికవడానికి కావలసిన అర్హత 'ఆ వ్యక్తి పార్లమెంటు సభ్యుడై ఉండాలి లేదా ప్రధానిగా నియమింపబడిన 6 మాసములలోగా సభ్యునిగా ఎన్నిక కాబడాలి'. అయితే రాష్ట్రపతి లోక్‌సభలో అత్యధిక మెజారిటీ సాధించిన పార్టీ నాయకుని ప్రధానమంత్రిగా ఆహ్వానిస్తాడు. కావలసిన మెజారిటీ ఏ పార్టీకీ లేని పక్షంలో వివిధ పార్టీల మద్దతుననుసరించి అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిన పార్టీ నాయకుని ప్రధానమంత్రిగా ఆహ్వానిస్తాడు. ప్రధానమంత్రి ప్లానింగ్ కమిషన్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ, రాష్ట్రపతికి హైకోర్ట్, సుప్రీంకోర్ట్ జడ్జిల నియామకం, ముఖ్య ఎన్నికల కమీషనర్ నియామకములలో సలహాలను అందిస్తాడు. స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత 14 మంది ప్రధానమంత్రి పదవిని అలంకరించారు. వారి వివరములు తెలుసుకుందామా?



**జవహర్‌లాల్ నెహ్రూ.**
పదవీకాలం : ఆగష్టు 15, 1947 నుండి మే 27, 1964 వరకు.
పుట్టిన తేదీ : నవంబరు 14, 1889.
మరణించిన తేదీ : మే 27, 1964.
రచనలు : డిస్కవరీ ఆఫ్ ఇండియా, గ్లింసెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ.



**గుల్జారీలాల్ నందా** (తాత్కాలిక ప్రధాని).
పదవీకాలం : మే 27, 1964 నుండి జూన్ 9, 1964 వరకు మరియు
జనవరి 11, 1966 నుండి జనవరి 24, 1966 వరకు.
పుట్టిన తేదీ : జులై 4, 1898.
మరణించిన తేదీ : జనవరి 15, 1998.



**లాల్ బహదూర్ శాస్త్రి.**
పదవీకాలం : జూన్ 9, 1964 నుండి జనవరి 11, 1966 వరకు.
పుట్టిన తేదీ : అక్టోబరు 2, 1904.
మరణించిన తేదీ : జనవరి 11, 1966.
నినాదం : జై జవాన్, జై కిసాన్.



**ఇందిరా గాంధి.**

పదవీకాలం : జనవరి 24, 1966 నుండి మార్చి 24, 1977 వరకు మరియు
జనవరి 15, 1980 నుండి అక్టోబరు 31, 1984 వరకు.

పుట్టిన తేదీ : నవంబరు 19, 1917.

మరణించిన తేదీ : అకో"బరు 31, 1984.


**మొరార్జీదేశాయ్.**



పదవీకాలం : మార్చి 24, 1977 నుండి జులై 28, 1979 వరకు.

పుట్టిన తేదీ : ఫిబ్రవరి 29, 1896.

మరణించిన తేదీ : ఏప్రియల్ 10, 1995.




**చౌదరి చరణ్‌సింగ్.**

పదవీకాలం : జులై 28, 1979 నుండి జనవరి 15, 1980 వరకు.

పుట్టిన తేదీ : డిశంబరు 23, 1902.

మరణించిన తేదీ : మే 29, 1987.


**రాజీవ్ గాంధి.**



పదవీకాలం : అక్టోబరు 31, 1984 నుండి డిశంబరు 2, 1989 వరకు.

పుట్టిన తేదీ : ఆగష్టు 20, 1944.

మరణించిన తేదీ : మే 21, 1991.



**విశ్వనాధ్ ప్రతాప్‌సింగ్.**

పదవీకాలం : డిశంబరు 2, 1989 నుండి నవంబరు 10, 1990 వరకు.

పుట్టిన తేదీ : జూన్ 25, 1931.

**చంద్రశేఖర్.**



పదవీకాలం : నవంబరు 10, 1990 నుండి జూన్ 21, 1991 వరకు.

పుట్టిన తేదీ : జులై 1, 1927.

మరణించిన తేదీ : జులై 8, 2007




**పి.వి.నరసింహారావు.**

పదవీకాలం : జూన్ 21, 1991 నుండి మే 16, 1996 వరకు.

పుట్టిన తేదీ : జూన్ 28, 1921.

మరణించిన తేదీ : డిశంబరు 23, 2004.




**అటల్ బిహారీ వాజ్‌పేయి.**

పదవీకాలం : మే 16, 1996 నుండి జూన్ 1, 1996 వరకు

మార్చి 19, 1998 నుండి మే 22, 2004.


పుట్టిన తేదీ : డిశంబరు 25, 1924.



**హెచ్.డి.దేవెగౌడ.**

పదవీకాలం : జూన్ 1, 1996 నుండి ఏప్రియల్ 21, 1997 వరకు.

పుట్టిన తేదీ : మే 18, 1933.



**ఇంద్రకుమార్ గుజ్రాల్.**

పదవీకాలం : ఏప్రియల్ 21, 1997 నుండి మార్చి 19, 1998 వరకు.

పుట్టిన తేదీ : డిశంబరు 4, 1919.




**డాక్టర్. మన్మోహన్ సింగ్.**

పదవీకాలం : మే 22, 2004 నుండి ఇప్పటివరకు కొనసాగుతున్నారు.

పుట్టిన తేదీ : సెప్టెంబరు 26, 1932.

* * * * * *

## శస్త్రచికిత్సకి ఆద్యుడు




చారిత్రకంగా నమోదు చేసిన విషయముల ఆధారముగా శస్త్రచికిత్స వేల సంవత్సరముల క్రితమే భారతదేశములో వాడుకలో ఉంది. విశ్వామిత్రుని కుమారుడు ఆచార్య శుశ్రుత తన 'శుశ్రుత సంహిత'లో శస్త్రచికిత్సకి సంబంధించిన పద్ధతులను తెలియజేసెను. శుశ్రుతుడు anesthesia, ప్లాస్టిక్ సర్జరీ (శల్యతంత్రం)లకు తండ్రిగా గౌరవింపబడ్డాడు.శుశ్రుత సంహితలో ఆరు రకములైన స్థానభ్రంసము చెందిన ఎముకలకు సంబంధించిన, పన్నెండు రకములైన విరిగిన ఎముకలకు సంబంధించిన విషయములకు చికిత్స ప్రస్థావించడము జరిగింది. ఈయన 125 రకముల శస్త్రచికిత్సకు సంబంధించిన పరికరములను (scalpels, lancets, needles, Cathers and rectal speculums మొదలైనవి) వాడినట్లు చెప్పబడింది. వీటిని జంతువుల దవడకండరములతోను, పక్షుల కండరములతోను రూపొందించడం విశేషం. ఈయన శస్త్ర చికిత్సానంతరం కుట్లు వేసే విధానములను తెలియజేసాడు. కుట్లు వేసేందుకు గుఱ్ఱపు వెంట్రుకలను లేదా బెరడులోని నారను దారముగా ఉపయోగించెను. శుశ్రుత సంహితలో మూడు వందల రకములైన శస్త్ర చికిత్సలగురించి తెలియజేయడం జరిగింది. వైద్య శాస్త్రమునకు ఆచార్య శుశ్రుతుడు చేసిన సేవ అద్వితీయం.